## గద్వాలకు ఎన్నికల లెక్కింపు పరిశీలకులు

- అనురాధకు స్వాగతం పలికిన కలెక్టర్ క్రాంతి



ఎన్నికల లెక్కింపు పరిశీలకురాలికి పూలమొక్క అందజేస్తున్న కలెక్టర్ క్రాంతి

గద్వాల అర్బన్, డిసెంబర్ 1 : సాధారణ ఎన్నికల సందర్భంగా అలంపూర్ నియోజకవర్గానికి కేటాయించబడిన ఎన్నికల కౌంటింగ్ పరిశీలకులు జి.అనురాధ శుక్రవారం ఐడీవోసీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్(రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు, అనురాధకు పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ఉండవెల్లి, డిసెంబర్ 1 : ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉండవెల్లి మండలకేంద్రంలో చోటుచేసుకున్నది. హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. ఉండవెల్లికి చెందిన రామ్‌భూపాల్ అలియాస్ గోపాల్(45)కు భార్య వెంకటేశ్వరమ్మ, ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఏడాదే కూతురు, కుమారుడికి పెళ్లి చేశాడు. అప్పు చేసి కొత్త ఇంటిని కూడా నిర్మించుకున్నాడు. వర్షాలు సకాలంలో కురవపోవడంతో అప్పు ఎలా తీర్చాలని మానసికంగా బాధపడుతూ శుక్రవారం ఉదయం గ్రామ శివారులోని రామిరెడ్డి పొలం వద్ద ఉన్న వేపచెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేస్తున్నాడు. రైతు మద్దిలేటి గమనించి పోలీసులు, కుటుంబసభ్యులకు సమాచారమిచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని అలంపూర్ సీహెచ్‌సీకి తరలించి పోస్ట్‌మార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

## బ్యాలెట్ బాక్సుల్లో

# అభ్యర్థుల భవితవ్యం

- ఉత్కంఠగా ఎదురు చూస్తున్న ప్రజలు
- గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న అన్ని పార్టీల అభ్యర్థులు
- రేపు లెక్కింపు అనంతరం ఫలితాల వెల్లడి



ఈవీఎంలను స్ట్రాంగ్‌రూంకు తీసుకెళ్తున్న పోలింగ్ సిబ్బంది

అలంపూర్, డిసెంబర్ 1 : కొంతకాలంగా నెలకొన్న ఉత్కంఠకు రేపటితో తెరపడనున్నది. ఆయా పార్టీల అభ్యర్థుల భవితవ్యం ఆదివారం బయటపడనున్నది. గురువారం నిర్వహించిన పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు, ఈవీఎంలను అలంపూర్ వ్యవసాయ మార్కెట్‌యార్డులోని స్ట్రాంగ్ రూం నుంచి జిల్లా కేంద్రానికి తరలించి భద్రపర్చారు. కాగా ఓట్ల లెక్కింపునకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. నోటిఫికేషన్ వెలువడిన ప్పటి నుంచి అభ్యర్థుల కేటాయింపు మొదలు నామినేషన్ల దాఖలు, పోలింగ్‌తోపాటు లెక్కింపు వరకు అదే ఉత్కంఠ కొనసాగుతున్నది. ఎవరికి వారు మాదే గెలుపంటూ ఫలితాలపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ అనంతరం ఒక్కసారిగా నియోజకవర్గమంతా నిశ్శబ్దంగా మారిపోయింది. రేపటి ఫలితాల అనంతరం సంబురాలు చేసుకోవడానికి సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. పోలింగ్ పూర్తయినప్పటి నుంచి ఎక్కడ చూసినా ఎగ్జిట్ పోల్ సర్వేలపైనే చర్చించుకుంటున్నారు.

**సంక్షేమ పథకాలే పట్టుకొస్తాయి..**

దశాబ్ద కాలంగా కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలే పార్టీకి, అభ్యర్థులకు అండగా ఉంటున్నాయి. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రజలు భారీ మెజార్టీతో ఆదరించారు. ఈ పర్యాయం అంతకు రెట్టింపుగా ప్రజలు ఆదరించారని పార్టీ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. ఈసారి అలంపూర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జిగా, బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు బాధ్యతలను ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిపై సీఎం కేసీఆర్ ఉంచారు. దీంతో చల్లా కొంతకాలంగా అభ్యర్థి తరఫున అన్నీ తానై నియోజకవర్గంలో తనదైన శైలిలో పావులు కదిపి పార్టీని, నాయకులను, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకొచ్చారు. సంక్షేమ పథకాలతోపాటు ఎమ్మెల్సీ చల్లా వ్యక్తిత్వం తోడవడంతో పార్టీకి మరింత బలం చేకూరింది. నిస్వార్థ సేవకుడైన చల్లా ఆధ్వర్యంలో ప్రజలు పార్టీకి, అభ్యర్థి విజయానికి అండగా నిలిచారు. ఆదివారం వెలువడే ఫలితాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోడెదూడ విజయుడు విజయం సాధిస్తాడనే పూర్తి విశ్వాసంతో నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, అభిమానులు ఎదురుచూస్తున్నారు. రేపటితో అభ్యర్థుల భవితవ్యం బయటపడనున్నది.

## మహిళలకు ఆరోగ్య పరీక్షలు



ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

మల్దకల్, డిసెంబర్ 1 : మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని శుక్రవారం మండల వైద్యాధికారిణి డా.స్వరూపారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కూర్, తాటికుంట, విఠలాపురం గ్రామాల్లోని సబ్ సెంటర్ నుంచి 80మంది మహిళలను పీహెచ్‌సీకి తరలించారు. ఈ సందర్భంగా వారికి వివిధ రకాల పరీక్షలు చేసి ఐదుగురిని జిల్లా దవాఖానకు రెఫర్ చేశారు. మిగతా వారికి మందులు పంపిణీ చేశారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డా.సౌమ్యరెడ్డి, వెంకటస్వామి సీహెచ్‌వో, రామేశ్వరమ్మ పీహెచ్ఎన్, శ్రీధర్ హెచ్ఎస్, నాగేందర్, రేవన్న, మనోహరమ్మ, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

**ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ**

మండలకేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వీధుల్లో తిరుగుతూ ఎయిడ్స్‌పై ప్రజలకు అర్థమయ్యేలా నినాదాలు చేశారు. ఎయిడ్స్ వ్యాధి కాదని, దానిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని వివరించారు. అనంతరం కళాశాలలో విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి నివారణ, తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేశ్‌లింగం, అధ్యాపకులు రామాంజనేయులు, నర్సింహులు, శ్రీనివాసులు, శ్రీనాథ్, తిమ్మోతి, గౌతమి, వినోద్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూరాలకు స్వల్ప వరద

- ఇన్‌ఫ్లో 1,663 క్యూసెక్కులు
- అవుట్‌ఫ్లో 1,235 క్యూసెక్కులుగా నమోదు

ధరూరు, డిసెంబర్ 1 : ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువనుంచి స్వల్ప వరద కొనసాగుతున్నది. ప్రాజెక్టుకు 1,663 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 1,235 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదైంది. కోయిల్‌సాగర్ లిఫ్టుకు 315 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 390 క్యూసెక్కులు, కుడి కాల్వకు 442 క్యూసెక్కులు, ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు 300క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 7.608 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.901 టీఎంసీలు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# గట్టులో అంబాభవాని ఉత్సవాలు

- అమ్మవారికి నేడు రథోత్సవం
- వేలాదిగా తరలిరానున్న భక్తులు
- హాజరుకానున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- ఏర్పాట్లు చేసిన పంచాయతీ, ఎస్ఎస్‌కే సమాజ్



గట్టులోని అంబాభవాని ఆలయం



అమ్మవారి ఉత్సవ విగ్రహం

గట్టు, డిసెంబర్ 1 : మండలకేంద్రంలో అంబాభవాని జాతర(తిరునాళ్ల) ఉత్సవాలు శుక్రవారం పందిరిపూజతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను విజయవంతం చేయడానికి సోమవంశ సహస్రార్జున క్షత్రియ(ఎస్ఎస్‌కే) సమాజ్ ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా రథంతోపాటు ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. శనివారం ఉదయం 10గంటలకు కలశ పూజ, 11గంటలకు బిందెసేవ చేస్తారు. అదేరోజు రాత్రి 9గంటలకు రథోత్సవం నిర్వహిస్తారు. ఆదివారం అమ్మవారిని పల్లకీసేవలో భాగంగా గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించి సోమవారం జలాభిషేకం చేస్తారు. శనివారం మధ్యాహ్నం కోడుమూర్‌కు చెందిన బసన్‌జీ వెంకటేశ్వర్లు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

**పెరుగుతున్న భక్తుల సంఖ్య..**

అంబాభవాని ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య ఏడాదికేడాది పెరుగుతున్నది. ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ఆకర్షణీయ ప్రతిష్ఠించడంతోపాటు ఆలయ ఆవరణలో వినాయకుడు, నవగ్రహాలు, అభయాంజనేయుడి విగ్రహాలను ప్రతిష్ఠించిన తర్వాతే భక్తుల సంఖ్య పెరిగింది. అమ్మవారికి ప్రీతికరమైన మంగళ, శుక్రవారాల్లో భవానీదేవిని సుందరంగా అలంకరిస్తూ ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

**కర్ణాటక, మహారాష్ట్ర నుంచి రానున్న భక్తులు..**

అంబాభవానికి రథోత్సవాన్ని ప్రత్యేకతను సంతరించుకున్నది. క్షత్రి కులస్తుల ఆరాధ్యదైవమైన అంబాభవాని అమ్మవారిని దర్శించుకోవడానికి కర్ణాటక, మహారాష్ట్ర నుంచి అధికసంఖ్యలో భక్తులు వస్తారు. కర్ణాటకలోని బెంగుళూర్, గుల్బర్గా, రాయిచూర్‌తోపాటు మహారాష్ట్రలోని ముంబయి, అమరనాథ్, షోలాపూర్, తెలంగాణలోని హైదరాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, మరికల్, రాయలసీమలోని కర్నూలు, కోడుమూర్, గూడూర్, నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూర్ ప్రాంతాల నుంచి భక్తులు జాతరకు తరలొచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు.



రథం (తేరు)


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830. NT-314461

**WANTED**

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-314353-All

**PLOT FOR SALE**

★EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు, స్పాట్ రిజి॥. 7780483434. NT-314453

**KIDNY STONES**

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580. NT-320707

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794